క్లుప్తంగా

రూ.25.09 కోట్లతో అభివృద్ధి



పమిడిముక్కల: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో మంగళవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.23.19 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.1.90 కోట్లు కలిపి మొత్తం రూ.25.09 కోట్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేటాయించినట్లు ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు పంపిణీ చేశారు.

హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

పెదపారుపూడి: స్థానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ మాసోత్సవాలపై మంగళవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అందరూ కలిసి కట్టుగ ఆరికట్టాలన్నారు. ఎంపీడీవో టీ.సీతామహాలక్ష్మి, వెలుగు ఏపీఎం వసంతరావు, ఎంఈఓ బి.శ్రీనివాస్, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'పై అవగాహన

మొవ్వ: 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు డిసెంబర్ 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో వలంటీర్లకు, సచివాలయం సిబ్బందికి మంగళవారం కూచిపూడి, మొవ్వ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గేమ్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. పీడీలు ఏ.ఆనంద్ రెడ్డి, రాంబాబు, కే బాల స్వామి, కేవీ రమణ, కే పాల్ సచివాలయాల సిబ్బందికి, వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా తరగతులను ఆంధ్ర గేమ్స్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏ రామారావు, మండల స్పోర్ట్స్ కన్వీనర్ ఎంఈవో శివకుమార్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ పర్యవేక్షించారు.

'నాడు - నేడు'పై శిక్షణ

మండవల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో నాడు - నేడు పనులపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సీడీపీఓ ఆనంద్, అంగన్‌వాడీ సొంత భవనాలు మరమ్మతుల వివరాలు తెలుసుకున్నారు. ఎంఈఓ ఎస్.రత్నసునాదం, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఈఐలు పాల్గొన్నారు.

నాగులేరులో కొట్టుకు పోయిన కూలీ

పామర్రు: స్థానిక నాగులేరులో కూలీ నీటి ప్రవాహానికి కొట్టుకు పోయిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఉరుటూరు గ్రామంలో కూలీ పనుల నిమిత్తం కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మొగులూరు అఖిలేష్‌రావు (56) ఓ రైతు వద్దకు వచ్చాడు. మంగళవారం సాయంత్రం స్థానిక నాగులేరు కాలువలో స్నానానికి దిగి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. పామర్రు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని కుటుంబ సభ్యులు తెలిపారు. అఖిలేష్‌కు భార్య, ముగ్గురు పిల్లలు. కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బృందానికి తెలిపామన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు

తోట్లవల్లూరు: వివాహిత అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన తోట్లవల్లూరులో జరిగింది. కనకవల్లి గ్రామానికి చెందిన వీరపల్లవి (21)కి మద్రివాడకు చెందిన వాకా విద్యాసాగర్‌తోమూడేళ్లక్రితంవివాహం జరిగింది. గత ఆదివారం వీరపల్లవి తన స్వగ్రామమైన కనకవల్లి వచ్చింది. కనకవల్లి నుంచి మద్రివాడవెళ్లేందుకుమంగళవారంఆటో ఎక్కింది. తర్వాత ఆచూకీ లభ్యం కాకపోవటంతో తల్లి కాగిత వీరకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఎస్ఐ విశ్వనాథ్ కేసు నమోదు చేశారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

తోట్లవల్లూరు: పేకాట శిబిరంపై దాడి జరిపి పలువురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ఉయ్యూరు సెబ్ సీఐ అబ్దుల్ ఖదీర్ తెలియజేశారు. తోట్లవల్లూరు లంకలోని తమలపాకు తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను మంగళవారంఅదుపులోకితీసుకున్నామన్నారు. రూ.2800ల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తోట్లవల్లూరు: స్థానిక రైతుభరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు పీఏసీఎస్ అధ్యక్షుడు పడమట హరిప్రసాద్, పీఎస్ కోటేశ్వరరావు, గంగాధరరావు, రామకృష్ణ, లంక శ్రీనివాసరావు, ఏఈఓ లక్ష్మణరావు, పాల్గొన్నారు.

సాధికార సంబరం

- సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో పెల్లుబికిన ఆనందం
- భారీ బాణసంచాతో మంత్రులు, ఎంపీలకు స్వాగతం
- నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన అభిమానులు



మాట్లాడుతున్న కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, చిత్రంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కైకలూరు: జనం కైకలూరులో కేక పుట్టించారు. జన జాతర మధ్య కైకలూరు సాధికార బస్సు యాత్ర సాగింది. కైకలూరులోని ఏలూరు రోడ్ నుంచి తాలూకా సెంటర్ వరకు పార్టీ జెండాలు రెపరెపలాడాయి. మంగళవారం ఉదయం నుంచి కైకలూరు కోలాహలంగా మారింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఆయన కుమారులు వినయ్, శ్యామ్ సభ స్థలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు విలేకరుల సమావేశం, అక్కడ నుంచి 3.30కి బస్సు యాత్ర ప్రారంభం, 4 గంటలకు సభ ప్రారంభం, 5.10 నిమిషాలకు ముగింపు జరిగాయి.

జనసంద్రం..

మధ్యాహ్నం 3 గంటల నుంచి జనసంద్రంలా మారింది. నియోజకవర్గం నాలుగు మూలల నుంచి వేలాది మంది కైకలూరు చేరుకున్నారు. వీరిలో అధికశాతం మహిళలే. అబ్దుల్ జహీదా అనే ముస్లిం యువతి తన ఇద్దరు పిల్లలతో యాత్రలో పాల్గొంది. కిలోమీటరు పొడవునా పూలవర్షం కురిపించారు. డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. కైకలూరు ప్రాంతంలో ఎన్నడూ చూడని ఫాకింగ్ యంత్రం ద్వారా వైఎస్సార్ సీపీ పార్టీ రంగుల కాగితాలను వెదజిమ్మారు. సభా వేదికపై ప్రారంభానికి ముందు నృత్యకళాకారిణి కుర్రేళ్ల లక్ష్మీజ్యోతి అభినయం ఆకట్టుకుంది.

యువతలో జోష్..

సామాజిక సాధికార బస్సు యాత్ర యువతలో జోష్ నింపింది. మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, విడుదల రజనీ, జోగి రమేష్ ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. సామాజిక న్యాయానికి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ నిదర్శనమని పదే పదే చెప్పారు. జయమంగళ వెంకరమణ సైతం సీఎం జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు కుర్రేళ్ల బేబీ, బొర్రా సత్యవతి, ముంగర విజయలక్ష్మి, ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్, ముంగర నరసింహారావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భత్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోట్రూ శివాజీ, రమేష్, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, జిల్లా బీసీ సంఘ అధ్యక్షుడు ఘంటా ప్రసాద్, సయ్యపురాజు గుర్రాజు, చేబోయిన వీర్రాజు, పోసిన చెంచురామరావు, నిమ్మగడ్డ భిక్షాలు, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, కోమటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


సీఎం జగన్ కటౌట్లను ప్రదర్శిస్తున్న అభిమానులు


సభకు వస్తున్న మహిళలు


కైకలూరులో సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న జనసందోహం

పూలే నేటి తరానికి మార్గదర్శి


ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు


గుడివాడ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


గుడివాడలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

ముదినేపల్లి రూరల్ : ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలేకు ఘనంగా నివాళులర్పించారు. ముదినేపల్లి బస్టాండ్‌లో మంగళవారం విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, పలువురు నాయకులు పూలే విగ్రహానికి నివాళులర్పించారు. విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పడమటి వెంకటరమణ, గౌరవ కార్యదర్శి నిమ్మగడ్డ భిక్షాలు, కమిటీ అధ్యక్షుడు పళ్లెం పుణ్యేశ్వరరావు, కార్యదర్శి జన్ను వెంకటేశ్వరరావు, ఈడే శివుడు, ఈడే శ్రీనివాసరావు, గౌస్‌బేగ్, పామర్తి గిరిరాజులు, ఈడే ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ పరిపాలనాధికారి కె.రమణ బాబు ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఉద్యోగులు ఎం.నాగేశ్వరారవు, ఎంవీ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు జి.రమేష్, జె.గిరిజ, ఎంఈఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పామర్రు: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతిని పామర్రులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఉప సర్పంచ్ డి.బాలవెంకటేశ్వరరెడ్డి, పార్టీనేతలు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, ఎం.సుబ్రమణ్యం, డీడీ ప్రసాద్, చిన్నం శ్రీనివారావు, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, సింహాచలం, ధనాల నాగేంద్ర, ఎండీ ఆయూబ్ పాల్గొన్నారు.

నందివాడలో..

గుడివాడ టౌన్: నందివాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జ్యోతీరావ్ పూలే వర్ధంతి నిర్వహించారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఏఓ ఎ.కోటేశ్వరరావులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పామర్రు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారంనిర్వహించారు. పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీడీవో వై.రామకృష్ణ, సూపరింటెండెంట్ ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి: ఆహారంతో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చాటిచెప్పిన విప్లవ యోధుడు మహాత్మాజ్యోతిరావుపూలే అని ప్రజాస్వామ్య ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సూధాబత్తుల విజయ్‌కుమార్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో పూలే చిత్రపటానికినివాళులర్పించారు.టి.అప్పారావుపాల్గొన్నారు.

పెదపారుపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి తదితరులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళ్లర్పించారు. మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, కార్యాలయ సూపరింటెండెంట్ రమణారావు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద..

స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కార్యాలయ సూపరింటెండెంట్ వాణి, డివిజన్ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్, ఆర్ఐ రవికుమార్, వీఆర్వోలు చిత్రపటానికి నివాళ్లర్పించారు.

గుడివాడ టౌన్: దురాచారాలను సమాజం నుంచి పారదోలాలంటే చదువు ద్వారానే సాధ్యమని చాటిచెప్పిన మహానుభావుడు జ్యోతీరామ్‌పూలే అని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం పట్టణంలో పలుచోట్ల జ్యోతీరావ్ పూలే వర్ధంతి నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్‌లో ఉన్న జ్యోతీరామ్‌పూలే-సావిత్రీబాయ్ పూలే విగ్రహాల వద్ద, మున్సిపల్ కార్యాలయంలో, వైఎస్సార్ సీపీ కార్యాలయాలల్లో పూలే వర్ధంతి నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఐ.శ్రీనివాసులు, రెవెన్యూ ఆఫీసర్ విజయకుమార్, టీపీఓ నాగేంద్రరావు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో చింతల భాస్కరరావు, లోయ రాజేష్, ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకుడు దారం ఏడుకొండలు, రూరల్ మండల జెడ్పీటీసీ జి. రామకృష్ణ, వెంపటి సైమన్, ఏలేటి విలియం జోషి, నయనవరపు శేషబాబు, సీహెచ్ జోషి, నీలాకాంత్, మహిళా కార్యకర్తలు మూడెడ్ల ఉమ, హారిక, సురేఖ, సునీత, తదితరులు పాల్గొన్నారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని జ్యోతీరామ్‌పూలే, సావిత్రీబాయ్ పూలే విగ్రహాల వద్ద గుడివాడ బీసీ సంఘం ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వెండి వస్తువుల సమర్పణ


ఆలయంలో స్వామికి వెండి యజ్ఞోపవీతాన్ని అందిస్తున్న భక్తులు

పామర్రు: ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డ వద్ద ఉన్న శ్రీవీరాంజనేయస్వామికి కార్తిక మాసం మంగళవారం పురస్కరించుకుని భక్తులు వెండి వస్తువులను స్వామికి బహూకరించారు. ఆలయ ఈవో ఎల్.సత్యవతి మాట్లాడుతూ ఒక అజ్ఞాత భక్తుడు స్వామివారికి వెండి మొలతాడును, మరొక భక్తుడు స్వామి వారికి వెండి యజ్ఞోపవీతాలను బహూకరించారని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.20 వేల వరకు ఉంటుందన్నారు. ఆలయ అర్చకుడు బేతనభొట్ల ఫణికిషోర్‌శర్మ మానస దంపతులు అభిరామ కౌశిక్, వర్షితలు స్వామివారికి కట్టి పొంగలిని ప్రసాదంగా సమర్పించారని, ఆలయానికి వచ్చిన భక్తులకు వీటిని వితరణ చేశామని తెలిపారు. కార్తిక మాసం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో పాల పొంగళ్లను వండి స్వామికి సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. కొత్త వాహనధారులు తమ వాహనాలకు విశేష పూజలు చేయించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మట్టా పూర్ణచంద్రరావు, డైరెక్టర్లు డీడీ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం రామాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్‌కు భూమిపూజ

పామర్రు: ట్రాన్స్ ఫార్మర్ రిపేర్లకు విజయవాడ వరకు వెళ్లకుండా ఇక్కడే మరమ్మతులు నిర్వహించేందుకు రిపేరు సెంటర్‌ను ఏర్పాటు చేయటం జరుగుతోందని విద్యుత్‌శాఖ మచిలీపట్నం ఈఈ ఎం.భాస్కరరావు అన్నారు. స్థానిక పామర్రు సబ్ స్టేషన్ ఆవరణలో ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సెంటర్ (ఎస్‌పీఎం) ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ ఏర్పాటు వలన మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు, చల్లపల్లి, అవనిగడ్డ, గుడివాడ, కైకలూరు సబ్ డివిజన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఈఈ ఆర్ రవికిషోర్, ఎస్‌పీఎం ఏవో ఎస్‌శివ వరప్రసాద్, పామర్రు డీఈఈ సుందరరావు, ఏఈ కె.నాగేశ్వరరావు, పామర్రు, మొవ్వ, పమిడిముక్కల మండలంలోని ఏఈలు, కాంట్రాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్


మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

పామర్రు: అధికారులు స్థానక ప్రజా ప్రతినిధులను సమన్వయ పర్చుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. మండలంలోని పలు శాఖల అధికారులు ఆయా శాఖల గురించి వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులను సమన్వయ పర్చుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా చెత్త చెదారాలు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్‌సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ, యార్లగడ్డ పావని, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్


మల్లాయపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, నాయకులు

గుడివాడరూరల్: మండలంలోని మల్లాయపాలెం-1 సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడుతూ మల్లాయపాలెం-1 సచివాలయం పరిధిలోని ఇప్పటి వరకు 4733 మంది రూ.14,13,76,379కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ(డీబీటీ) కింద లబ్ధిపొందారని, అదే విధంగా మరో 2126 మంది రూ.6,86,80,140కోట్లు పరోక్ష ప్రయోజనాలు(నాన్ డీబీటీ) లబ్ధిపొందారని వెరసి మొత్తం రూ.21,00,56,519కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ షేక్ ఉస్మాన్, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు నేతల సుబ్బారావు, కురిచేటి కృష్ణ, ముత్తా సత్యనారాయ ణ, కుంభం నాగమణి, షేక్ తాజుద్దీన్, ఉలవలశెట్టి సత్యనారాయణ, గంటా సురేష్, సచివాలయ ఉ ద్యోగులు, వలంటీర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగున్నర ఏళ్లలో కోట్లాది రూపాయలు ఒక వార్డులోని ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందజేసిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని గుడివాడ పట్టణంలో మంగళవారం 1వ వార్డు నాగవరప్పాడు సచివాలయం వద్ద ప్రారంభించారు. బ్రోచర్లను ఆవిష్కరించారు.

తోట్లవల్లూరు: సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పాములలంకలో పల్లెకుపోదాం, 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ శీలం రమేష్, కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

భూషణగుళ్ళ(పెదపారుపూడి): మండలంలోని భూషణగుళ్ళ ఎచివాలయం వద్ద మంగళవారం 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ గోగం సురేష్ ఆవిష్కరించారు. ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, ఈపీఆర్డీ బిశ్రీనివాసరావు, పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, మహేశ్వరరావు సర్పంచ్ జువ్వనపూడి రాజు, పార్టీ మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కలుగురి వెంకటేశ్వరరావు, మూల్పూరి చంద్రశేఖర్, పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ ఐ శ్రీనివాసులు, ఆర్ఓ విజయ్‌కుమార్, టీపీఓ నాగేంద్రరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వార్డు ఇన్‌చార్జ్ లోయ వరాలు, కన్వీనర్‌లు వసంతవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం తమిరిశ గ్రామంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం ప్రసంగించారు. ఇప్పటి వరకు గ్రామంలోని 5,302 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.15 కోట్ల 24 లక్షల 7 వేల 452, పరోక్షంగా 2,488 మంది లబ్ధిదారులకు రూ.7 కోట్ల 7 లక్షల 53 వేల 486, మొత్తం రూ.22 కోట్ల 31 లక్షల 60 వేల 938 గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు వివరించారు. గ్రామ సర్పంచ్ తప్పెట ధనలక్ష్మి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మసిముక్కు నాగరాజు, డాక్టర్ కె.శ్రీకృష్ణయాదవ్, ఏఓ కె.కోటేశ్వరరావు, డీటీ మల్లిక పాల్గొన్నారు.